# మహిళా రాజకీయాలు

## Introduction :

భారతీయ రాజకీయాల్లో లింగ అసమానత ప్రతిబింబిస్తుంది. కొన్ని రాజకీయ పార్టీలు కేవలం కేవలం పురుషులకు మాత్రమే తమ పార్టీల్లో అవకాశమిస్తాయి. మరియు కొన్ని సీట్లను రాణులు ఎలా ఎదిగారు. మహిళలు రాజకీయాల్లోకి ప్రవేశించడం ల ఉన్నారు, భారతీయ రాజకీయాల్లో కొన్ని పార్టీలు మహిళలకు ప్రోత్సహించవు. అదేవిధంగా పురుషాధిక్య సమాజం మరియు రాజకీయాల్లో లింగ వివక్షత చూపిస్తారు. మరియు మహిళలపై పురుషులు, స్త్రీలు రాజకీయాల్లో ప్రవేశిస్తే వారి నిర్ణయాలను కూడా పురుషులు భావిస్తారు. ఎందుకంటే భారతీయ రాజకీయాలు పురుషాధిక్యంగా ఉంది. లింగ వివక్షతను చూపిస్తున్నారు.

అయినా సరే, ఎన్ని ఎదురు దెబ్బలు ఎదురైనా కొంత మంది మహిళలు రాజకీయాల్లోకి ప్రవేశించి ఉన్నత పదవులను అలంకరిస్తున్నారు. ప్రస్తుతం మన తెలంగాణ రాజకీయాల్లో ఉన్న కొంత మంది మహిళా రాజకీయ నాయకుల్లో గురించి తెలుసుకుందాం.

Scanned with CamScanner

తమిళి సై సౌందరరాజన్
తెలంగాణా రాష్ట్ర గవర్నర్



Scanned with CamScanner

## తమిళి సై సౌందరరాజన్ :

ఈమె 1961 జూన్ 2 కృష్ణ నగరంలో, కుమారి అనంతన్ దంపతులకు తమిళనాడు రాష్ట్రంలోని కన్యాకుమారి జిల్లా నాగర్ కోయిల్ ప్రాంతంలో జన్మించారు.

ఈమె చిన్నతనం నుంచే రాజకీయాల పట్ల ఆసక్తి ఉంది. తన ఎం.బి.బి.ఎస్ విద్యను మద్రాస్ వైద్య కళాశాలలో చదువుతూ విద్యార్థి సంఘం నాయకురాలిగా పని చేసింది. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాల వైపు ఆకర్షితురాలై ఆ పార్టీలో చేరింది. 1999లో దక్షిణ చెన్నై జిల్లా వైద్య విభాగం కార్యదర్శిగా, 2001లో తమిళనాడు రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శిగా, 2007లో అఖిల భారత స-కన్వీనర్, 2007లో భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా, 2010లో తమిళనాడు రాష్ట్ర భారతీయ పార్టీ ఉపాధ్యక్షురాలిగా, 2013లో భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, 2014లో సంవత్సరం నుంచి తమిళనాడు భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలిగా పనిచేస్తుంది. 2006, 2011లో రెండు సార్లు శాసన సభ సభ్యురాలిగా, 2009, 2019లో రెండుసార్లు లోకసభ సభ్యురాలిగా పోటీ చేసి ఓడిపోయింది.

తమిళి సై సౌందరరాజన్ తెలంగాణా రాష్ట్రానికి రెండవ గవర్నర్. తెలంగాణా రాష్ట్రానికి తొలి మహిళా గవర్నర్. 2019 సెప్టెంబర్ 8న గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టింది. తెలంగాణా గవర్నర్ తమిళి సై సౌందరరాజన్ కు పుదుచ్చేరి గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఫిబ్రవరి 2021లో రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఫిబ్రవరి 18న బాధ్యతలు చేపట్టింది.

Scanned with CamScanner

సబిత్రా ఇంద్రారెడ్డి

తెలంగాణా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి



Scanned with CamScanner

## సబితా ఇంద్రారెడ్డి :

సబిత 1963, మే 5న పి. మహిపాల్ రెడ్డి, వెంకటమ్మ దంపతులకు వికారాబాద్ జిల్లా, కొటబాస్పల్లి గ్రామంలో జన్మించింది. ముగ్గురు ఆడపిల్లల్లో పెద్దది. ఆంధ్ర మహిళా డిగ్రీ కళాశాల నుండి బ్యాచిలర్ పట్టాను పూర్తి చేసింది.

సబిత భర్త, మాజీ మంత్రి పి. ఇంద్రారెడ్డి మరణంతో జరిగిన ఉప ఎన్నికలో 2000లో కాంగ్రెస్ పార్టీ తరఫున అభ్యర్థిగా చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించి శాసనసభలో ప్రవేశించింది. 2004లో కూడా చేవెళ్ల నుంచి నెగ్గిన సబితా నియోజకవర్గాల పునర్విభజనలో చేవెళ్ల శాసనసభ నియోజకవర్గం ఎస్సీలకు రిజర్వ్ చేయడంతో 2009 శాసనసభ ఎన్నికలో మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలుపొందింది. 2004-2009లో గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డి, 2009 వై.ఎస్. రాజశేఖర రెడ్డి మంత్రివర్గంలో కీలకమైన హోంశాఖ మంత్రి పదవిని పొందింది. భారతదేశంలోనే తొలి మహిళ హోంమంత్రిగా చరిత్ర సృష్టించింది.

2014లో కాంగ్రెస్ పార్టీ కుటుంబంలో ఒక్కరికే అవకాశం అని అధిష్టానం సూచించడంతో ఆమె పోటీ దూరంగా ఉన్నారు. 2014 ఎన్నికల్లో సబిత తనయుడు కార్తీక్ రెడ్డి చేవెళ్ల ఎంపీగా పోటీ చేశాడు. 2018లో జరిగిన ఎన్నికల్లో సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీచేసి టిఆర్ఎస్ అభ్యర్థి తీగల కృష్ణారెడ్డి పై గెలుపొందింది. 2019, మార్చి 14న TRS పార్టీలో చేరింది. 2019 సెప్టెంబర్ 8న ముఖ్యమంత్రి కెసిఆర్ రెండవ మంత్రి వర్గంలో మంత్రిగా ప్రమాణ స్వీకా-

సత్యవతి రాథోడ్

తెలంగాణ రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ

మంత్రి



Scanned with CamScanner

-రం చేసింది. సుజాతా ఇంటర్వ్యూలో వ్యక్తిత్వాన్ని కొనియాడారు. తెలంగాణలో తొలి మహిళా మంత్రిగా చరిత్ర సృష్టించారు.

## సత్యవతి రాథోడ్ :

సత్యవతి రాథోడ్ 1969, అక్టోబర్ 31న లింగ్యానాయక్, దశమి దంపతులకు వరంగల్ జిల్లా కురవి మండలంలోని గుండ్రాతిమడుగులో జన్మించింది. పదవ తరగతి వరకు చదువుకుంది.

సత్యవతి 1984లో రాజకీయాల్లోకి ప్రవేశించింది. 1985లో జిల్లా తెలుగు మహిళా విభాగానికి అధ్యక్షురాలుగా ఎన్నికైంది. 1988 నుండి 1991 వరకు పంచాయతీ రాజ్ పరిషత్ సభ్యురాలుగా పనిచేసింది. 1996లో గుండ్రాతిమడుగు సర్పంచ్‌గా ఉన్నారు. 2006లో కురవి జెడ్పీటీసీగా పోటీ చేసి గెలిచి, స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా పని చేసింది.

1989లో తెలుగుదేశం పార్టీ తరపున డోర్నకల్ ఎమ్మెల్యేగా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి డిఎస్ రెడ్యానాయక్ చేతిలో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చవి చూసింది. 2009 సంవత్సరంలో TDP నుంచి డోర్నకల్ ఎమ్మెల్యేగా పోటీ చేసి కాంగ్రెస్ తరుపున పోటీ చేసిన రెడ్యానాయక్ పై గెలుపొందింది. 2014లో తెలుగుదేశం పార్టీని వీడి TRS పార్టీలో చేరింది. 2014 లో డోర్నకల్ నుంచి TRS అభ్యర్థిగా పోటీ చేసి రెడ్యానాయక్ చేతిలో ఓడిపోయారు. 2019 లో TRS పార్టీ నుండి ఎమ్మెల్సీగా ఎన్నికైంది. మార్చి 16, 2019 న ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసింది. 2019 సెప్టెంబర్ 8న ముఖ్యమంత్రి కెసిఆర్ రెండవ మంత్రివర్గంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసింది. ఆమెకు గిరిజనాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖలను కేటాయించారు.

మాలోత్ కవిత

తెలంగాణ రాష్ట్ర పార్లమెంటు సభ్యురాలు



# మాలోత్ కవిత :

కవిత 1930, నవంబర్ 20న లంబాడా కుటుంబానికి చెందిన రాజకీయ నాయకురాలు. రాష్ట్ర మాజీ మంత్రి రెడ్యా నాయక్, పుత్రిక తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా, మరిపెడ గ్రామంలో జన్మించింది. B.Sc వరకు పూర్తి చేసింది.

2009లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయ జీవితం ప్రారంభించిన కవిత, 2009లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో మహబూబాబాద్ ఎమ్మెల్యేగా పోటీచేసి తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి అజ్మీరా చందూలాల్ పై 15,367 ఓట్ల తేడాతో గెలుపొందింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014, నవంబర్ 4న తన తండ్రి రెడ్యానాయక్ తో కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరింది. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుండి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ పై 1,46,663 ఓట్ల మెజారిటీతో గెలిచింది. 2019 సెప్టెంబరు 19న ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం స్టాండింగ్ కమిటీ సభ్యురాలిగా నియమించబడింది. 2019, అక్టోబర్ 9న మహిళా సాధికారత కమిటీ, మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ సంప్రదింపుల. కమిటీ సభ్యురాలిగా నియమించబడింది. 2009 - 2014 మధ్యకాలంలో మహబూబాబాద్ శాసనసభ నియోజకవర్గం శాసన సభ సభ్యురాలిగా పని చేసింది.

Scanned with CamScanner

# బానోతు హరిప్రియ నాయక్

## తెలంగాణా రాష్ట్ర ఇల్లందు ఎమ్మెల్యే



Scanned with CamScanner

## బానోతు హరిప్రియ నాయక్ :

హరిప్రియ నాయక్ 1985, మే 1న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని బాస్య తండాలో బానావత్ సీతారాంనాయక్, ధర్జని దంపతులకు జన్మించింది. హరిప్రియ 2010లో కంప్యూటర్ సైన్స్‌లో ఎం.టెక్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది.

తన కుటుంబంలో పెద్దగా రాజకీయ నేపథ్యం ఉన్న వారు లేకపోయినా, చిన్నతనం నుంచే హరిప్రియ నాయక్ కు నాయకత్వ లక్షణాలు ఉండేవి. 2014లో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసిన హరిప్రియ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య చేతిలో ఓడిపోయింది. అప్పటి నుండి ఇల్లందు రాజకీయాలలో చురుకుగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కా-రం కోసం కృషి చేసింది. 2018లో కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ తరఫు-న పోటీచేసి 2018 కోరం కనకయ్య పై హరిప్రియ 2,600 ఓట్ల ఆధిక్యం-లో గెలుపొందింది. 2019, జనవరి 17న ఇల్లందు శాసన సభ నియోజక-వర్గం ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసింది. ఆమె 2019లో కాం-గ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో చేరింది. 33 సం॥ వయస్సు తెలంగాణ శాసనసభకు ఎన్నికై శాసనసభ్యుల్లో అతి చిన్న వయస్కురాలిగా నిలిచింది.

* తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మహిళా విభాగం కార్యదర్శిగా పని చేసింది.
* ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర కాంగ్రెస్ ఏఐసీసీ పరిశీలకురాలిగా పని చేసింది.
* ప్రస్తుతం ఇల్లందు శాసనసభ నియోజకవర్గం ఎమ్మెల్యే.

Scanned with CamScanner

# సీతక్క (దాసరి అనసూయ)

## తెలంగాణా రాష్ట్ర యువత ఎమ్మెల్యే



Scanned with CamScanner

## సీతక్క :

సీతక్క 1971, జూలై 9 జగ్గన్నపేట గ్రామం, ములుగు మండలం, ములుగు జిల్లాలో జన్మించారు. ఈమె అసలు పేరు దాసరి అనసూయ. ఈమె 15 ఏళ్ళ పైగా మావోయిస్టుగా అజ్ఞాతవాసం గడిపిన మా-జీ నక్సలైటు నాయకురాలు. 1988 లో నక్సలైట్ పార్టీలో చేరినప్పుడు సీతక్క 10 వ తరగతి చదువుతున్న విద్యార్థి. తరువాత జన జీవన స్రవంతిలో కలిసి-పోయారు.

2004 లో ములుగు తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోడెం వీరయ్య చేతిలో ఓటమి పాలైంది. 2009 ఎన్నికల్లో మహాకూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపు నుండి పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోడెం వీరయ్య పై గెలిచి ములుగు ఎమ్మెల్యేగా అడుగు పెట్టింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత జరిగిన 2014 వరుసగా మూడోసా-రి టీడీపీ అభ్యర్థిగా బరిలో ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి అజ్మీరా చందూలాల్ చేతిలో ఓడిపోయింది. TDP కి గుడ్ బై చెప్పి సీతక్క ఇదే ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2018 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి అజ్మీరా చందూలాల్ పై 2018 లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ పై పోటీ చేసిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి అజ్మీరా చందూలాల్ పై 22,671 ఓట్ల మెజారిటీతో గెలిచింది.

Scanned with CamScanner

# * Indian's most powerful female politicians *



* సోనియా గాంధీ *

కాంగ్రెస్ పార్టీ 127 ఏళ్ల చరిత్రలో అత్యధిక కాలం అధ్యక్షురాలిగా పనిచేసిన ఘనత సోనియా గాంధీదే. ఆమె పాలక యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ [UPA] చైర్ పర్సన్ కూడా.

సోనియా భారత రాజకీయాల్లోకి ప్రవేశించినప్పుడు ఆమెకు రాజకీయ పార్టీలో పనిచేసిన అనుభవం లేనందున ఎవరు ఆమెను సీరియస్‌గా తీసుకోలేదు. ఆమె కాంగ్రెస్ పార్టీకి చెందిన స్వయం సేవలకు మార్గనిర్దేశం చేసే కీలుబొమ్మలా కనిపించింది. కాని సోనియా గాంధీకి ఘనత వహించడానికి, ఆమె ముందు నుండి నడిపించింది మరియు ఆమె విమర్శకులందరినీ తప్పు అని నిరూపించింది. ఆమె దీనికిని నిరుత్సాహపరిచిన కాంగ్రెస్‌ను పునరుద్ధరించింది మరియు పార్టీ 2004-లో తిరిగి అధికారంలోకి వచ్చింది మరియు 2009 లో పనితీరును పునరావృతం చేసింది.

ఆమె ఇటలీలో జన్మించింది మరియు ఆమె అసలు పేరు ఆంటోనియా ఎడ్విజ్ అల్బినా మైనో. ఆమె రాజీవ్ గాంధీని ఇంజినీరలో కలిశారు.



* సుష్మా స్వరాజ్ *

సుష్మా స్వరాజ్ లోక్‌సభలో ప్రతిపక్ష నాయకురాలు. ఆమె బిజెపికి చెందిన రాజకీయాలలో మరియు ఎన్నికల అనుభవజ్ఞురాలు. ఆమె ఆరు పర్యాయాలు పార్లమెంటు సభ్యురాలు [ఎంపి] మరియు మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్నారు ఆమె కొద్దికాలం పాటు ఢిల్లీ ముఖ్యమంత్రిగా కూడా ఉన్నారు.

ఆమె 1977-82 మరియు తర్వాత 1987-90 మధ్య కాలంలో Mr. దేవి లాల్ యొక్క BJP-లోక్ దళ్ ప్రభుత్వం లో హర్యానాలోని విద్యా మంత్రిగా పనిచేసింది.

హర్యానాలో జన్మించిన ఆమె 1977-82 వరకు మరియు తరువాత 1987-90 వరకు హర్యానా శాసనసభ సభ్యురాలు. జూలై 1977లో శ్రీ దేవి లాల్ నేతృత్వంలోని జనతా పార్టీ ప్రభుత్వంలో ఆమె క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. ఆమె 1987-90 మధ్య కాలంలో Mr. దేవి లాల్ యొక్క BJP-లోక్ దళ్ ప్రభుత్వంలో హర్యానాలోని విద్యా మంత్రిగా పనిచేసింది. వాజ్‌పేయి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆమె కేబినెట్ మంత్రిగా ఉన్నారు. బళ్లారి లోక్‌సభలో సోనియా గాంధీ పై సుష్మా పోటీ చేసారు.




## వసుంధర రాజె సింధియా

వసుంధర రాజె సింధియా రాజస్థాన్ మొదటి మహిళ ముఖ్యమంత్రి. దేశంలోని అత్యంత శక్తివంతమైన మహిళ రాజకీయ నాయకులలో ఆమె ఒకరు.

ఆమె ప్రముఖ సింధియా రాజ మరాఠీ కుటుంబానికి చెందిన గ్వాలియర్ మహరాజా విజయరాజె సింధియా మరియు జీవాజీరావ్ సింధియా కుమార్తె.

వసుంధర రాజె తన తల్లి విజయరాజె సింధియా ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశం పొందారు. ఆమె బిజెపికి చెందిన ప్రముఖ నాయకురాలు.

ఆమె 1985 లో రాజస్థాన్ శాసన సభకు ఎన్నికయ్యారు.

1989 నుండి ఆమె రాజస్థాన్‌లోని ఝలావర్ నుండి లోక్‌సభకు వరుసగా 4 ఎన్నికల్లో గెలిచారు.

ఆమె 2003 - 08 మధ్య రాజస్థాన్ ముఖ్యమంత్రిగా ఉన్నారు.

వసుంధర రాజె 1972 లో ధోల్‌పూర్ మాజీ రాజ కుటుంబానికి చెందిన హేమంత్ సింగ్‌ను వివాహం చేసుకున్నారు.




అంబికా సోనీ *

అంబికా సోనీ కేంద్ర కేబినెట్ మంత్రిగా సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖకు బాధ్యత వహిస్తున్నారు. ఆమె పంజాబ్ నుంచి రాజ్యసభ ఎంపి.

గాంధీ కుటుంబానికి ఉన్న సాన్నిహిత్యం కారణంగా అంబికా సోనీ శక్తివంతం అవుతుంది.

ఆమె 1969లో చీలికను రూపొందించినప్పుడు ఇందిరా గాంధీ చేత కాంగ్రెస్ పార్టీలో చేర్చబడింది. ఆమె గాంధీ కుటుంబానికి పాత కుటుంబ పరిచయం, విభజన సమయంలో ఉమ్మల్ సరం మరియు జవహర్ లాల్ నెహ్రూతో చాలా సన్నిహితంగా పనిచేసిన ఆమె తండ్రి.

ఆమె సంజయ్ గాంధీకి ఇష్టమైనది మరియు ఆమె 1976 రాజ్యసభ సభ్యునిగా మొదటిసారి పార్లమెంటుకు ఎన్నికయ్యారు.

ఆమె 1961 ఇండియన్ ఫారిన్ సర్వీస్ (IFS) అధికారి ఉదయ్ సోనీని వివాహం చేసుకుంది.

Scanned with CamScanner



## జయలలిత జయరామ్

జయలలిత జయరామ్ తమిళనాడు ముఖ్యమంత్రి మరియు అన్నాడిఎంకె [ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం] ప్రధాన కార్యదర్శి. ఆమె తమిళనాడు మాజీ సిఎం ఎంజి రామచంద్రనకు ఆశ్రితురాలు. ఎంజీఆర్ లాగ జయలలిత కూడా తమిళ చిత్ర పరిశ్రమలో విజయవంతమైన తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. ఆమె తమిళ అయ్యంగార్ కుటుంబంలో జన్మించింది. అయ్యంగార్ ఆచారం ప్రకారం. ఆమెకు రెండు పేర్లు పెట్టారు. కాబట్టి ఆమె మరొక పేరు కోమలవల్లి. ఆమె 1982లో రాజకీయాల్లో ప్రవేశించి, ఎంజీఆర్ రాజకీయ పార్టీ ఎఐఎడిఎంకెలో చేరారు. 1984లో ఆమె రాజ్యసభ ఎంపిగా ఎన్నికై 1989 వరకు తన స్థానాన్ని నిలుపుకున్నారు. 1989లో ఆమె తమిళనాడు అసెంబ్లీ ప్రతిపక్ష నాయకురాలైంది మరియు రెండు సంవత్సరాల తర్వాత ఆమె కాంగ్రెస్ పార్టీతో పొత్తుతో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఘనవిజయం సాధించింది. ఆమె 24 జూన 1991న ఎన్నుకోబడిన మొట్టమొదటి మహిళా ముఖ్యమంత్రిగా మరియు తమిళనాడులో అత్యంత చిన్న వయస్సుకైన ముఖ్యమంత్రిగా 24 జూన 1991న పదవి బాధ్యతలు స్వీకరించారు.

Scanned with CamScanner



## మాయావతి

మాయావతి నేడు దేశంలో అత్యంత శక్తివంతమైన దళిత నాయకురాలు. భారతదేశంలో అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రమైన యుపికి ఆమె నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పని చేశారు.

మాయావతి 1956 జనవరి 15న న్యూఢిల్లీలోని శ్రీమతి సుచేత కృప్లానీ ఆసుపత్రిలో జన్మించారు. ఆమె తండ్రి, ప్రభుదాస్, బాదల్‌పూర్, గౌతమ బుద్ధ నగర్‌లో పోస్టాఫీసు ఉద్యోగి.

ఆమె B.A పూర్తి చేసిన తర్వాత మరియు B.Ed., మాయావతి ఢిల్లీలోని ఇందర్‌పురి JJ కాలనీలో పాఠశాల ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. IAS పరీక్షకు సిద్ధమవుతున్నారు.

1984లో కాన్షీరామ్ స్థాపించిన బహుజన్ సమాజ్ పార్టీ [BSP] వ్యవస్థాపక సభ్యురాలు మాయావతి.

మాయావతి తొలిసారిగా 1989లో పార్లమెంటుకు ఎన్నికయ్యారు.



పశ్చిమ బెంగాల్ తొలి మహిళా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. పశ్చిమ బెంగాల్‌లో 34 ఏళ్ల ఫ్రంట్ ప్రభుత్వాన్ని గద్దె దించిన ఘనత ఆమెకు ఉంది.

ఆమె భారతదేశపు మొదటి మహిళా రైల్వే మంత్రి కూడా.

## మమతా బెనర్జీ *

ఆమె భారత జాతీయ కాంగ్రెస్ సభ్యురాలిగా తన వృత్తిని ప్రారంభించింది. మరియు ఆ పార్టీలో సుదీర్ఘ ఇన్నింగ్ ఆడింది. ఆమె పూర్తిగా సిపిఎం వ్యతిరేకి కావడంతో, సిపిఎం పట్ల కాంగ్రెస్ మెతకగా వ్యవహరించడంతో ఆమె మాతృ పార్టీతో విభేదాలను పెంచుకుంది.

ఆమె కాంగ్రెస్ పై విరక్తి చెందిన తర్వాత ఆమె 1997లో తన స్వంత తృణమూల్ కాంగ్రెస్ [TMC] ని ప్రారంభించారు.

2011లో, ఆమె పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో సమగ్రమైన మరియు బలమైన విజయాన్ని సాధించారు మరియు భారతదేశ 1వ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.




## షీలా దీక్షిత్ *

షీలా దీక్షిత్ 1998 నుండి ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆమె కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీకి అత్యంత సన్నిహితురాలు మరియు వరుసగా మూడు సార్లు పార్టీని విజయపథంలో నడిపించారు. ఆమె అసలు పేరు షీలా ఆకాషిత మరియు ఆమె అసలు పేరు షీలా ఆకాషిత మరియు ఆమె పంజాబ్‌లోని కపుర్తలాలో జన్మించింది। యూపీకి చెందిన దివంగత శ్రీ వినోద దీక్షిత అనే ఐఏఎస్ అధికారిని ఆమె వివాహం చేసుకుంది. ఆమె పార్లమెంటులో కన్నౌజ్ లోక్‌సభ స్థానానికి కూడా ప్రాతినిధ్యం వహించారు. రాజీవ్ గాంధీ ప్రభుత్వంలో ఆమె రాష్ట్ర మంత్రిగా పనిచేశారు.